క్లుప్తంగా

విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్‌ను కలిసిన నాయకులు



చైర్మన్ రంగారావును సన్మానిస్తున్న బాపురావు

ముస్తాబాద్: రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ తన్నీరు శ్రీరంగారావును హైదరాబాద్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు పోతుగల్ సింగిల్‌విండో చైర్మన్ తన్నీరు బాపురావు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ విజయంపై శ్రీరంగారావును సత్కరించామన్నారు. పోతుగల్ సింగిల్‌విండోలో రైతులకు అందిస్తున్న సేవలను వివరించామన్నారు. ధనాల శ్రీనివాస్‌రెడ్డి, రాకేశ్ పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

బోయినపల్లి: కలెక్టర్ అనురాగ్‌జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డేలను సోమవారం మండలానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. మండల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్‌రావు, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కత్తెరపాక కొడయ్య, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు హైజినిక్ కిట్లు



హైజినిక్ కిట్లతో విద్యార్థినులు

తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థినులకు సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో హైజినిక్ కిట్లు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్ గుడ్ల రవి, వైస్ చైర్మన్ ప్రయాకర్‌రావు వేణుకుమార్, క్యాషియర్ శివప్రసాద్, హెచ్ఎం రఘుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు చెక్కులు అందజేత



చెక్కు అందజేస్తున్న తహసీల్దార్ రాజు

వేములవాడఅర్బన్: వేములవాడ, నాంపల్లి శివారులోని రైల్వేలైన్ భూ సేకరణలో భాగంగా రైతులకు భూమి నష్టపరిహారం చెక్కులను వేములవాడ తహసీల్దార్ రాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ, నాంపల్లి పరిధిలోని 132 ఎకరాలకు, 218 మంది రైతులకు, రూ.45,82,,87,403 విలువైన చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు.



బోయినపల్లి: విలాసాగర్ వెంకన్న ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న భక్తులు

వైభవంగా వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన స్వామివారు
- మొక్కులు చెల్లించుకున్న భక్తులు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం జిల్లాలోని పలు ఆలయాల్లో భక్తులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఎల్లారెడ్డిపేట శ్రీవేణుగోపాలస్వామి, నారాయణపూర్‌లోని రామాలయం, కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి శ్రీసీతారామచంద్రస్వామి, ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు శ్రీవేంకటేశ్వరస్వామి, రుద్రంగిలోని ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి, బోయినపల్లి రామాలయం, విలాసాగర్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. మహిళలు పెద్ద సంఖ్యలో మంగళ హారతులతో వచ్చి స్వామివారలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, సర్పంచులు, ఆలయ కమిటీ చైర్మన్లు, భక్తులు పాల్గొన్నారు. రుద్రంగి జెడ్పీటీసీ గట్ల మీనయ్య, రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

- ఎల్లారెడ్డిపేట/కోనరావుపేట/ముస్తాబాద్/బోయినపల్లి/రుద్రంగి/ఇల్లంతకుంట/వీర్నపల్లి



కోనరావుపేటలో ఉత్తర ద్వార దర్శనం



ముస్తాబాద్‌లో దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు



ఎల్లారెడ్డిపేటలో దర్శనమిస్తున్న స్వామివారు



ఎల్లారెడ్డిపేట: రామాలయానికి భారీగా తరలివచ్చిన భక్తులు



నారాయణపూర్ ఆలయంలో భజన చేస్తున్న గ్రామస్తులు

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- డీఆర్‌డీవో గౌతమ్‌రెడ్డి
- మహిళకు ప్యాసింజర్ ఆటో పంపిణీ

ఎల్లారెడ్డిపేట: ప్రభుత్వం అందించే పావలా వడ్డీ రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీవో గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణపూర్‌లో ప్రభుత్వం ఇచ్చే మహిళ రుణాలపై గ్రామస్తులకు సోమవారం అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన శ్రీ విఘ్నేశ్వర గ్రామ సంఘం సరస్వతీ స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలు చింతల భవానికి ఎలక్ట్రికల్ ప్యాసింజర్ ఆటో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని, సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులను రుణాలపై అవగాహన కల్పించారు.



మహిళకు ప్యాసింజర్ ఆటో అందజేస్తున్న డీఆర్‌డీవో

కార్యక్రమంలో ఎంపీపీ పల్లి రేణుక, జెడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, శ్రీనిధి రీజనల్ మేనేజర్ సతీశ్, అసిస్టెంట్ మేనేజర్ శ్వేత, ఏపీఎం మల్లేశం, మండల సమైక్య అధ్యక్షురాలు జ్యోతి, వీవో ఏ.అనురాధ, సర్పంచ్ నిమ్మ లక్ష్మీ, ఎంపీటీసీ అపేరా సుల్తానా, సీఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సింగసముద్రం గండికి మరమ్మతు చేస్తాం

ఎల్లారెడ్డిపేట: మండం రాచర్ల బొప్పాపూర్ శివారులోని సింగసముద్రం తూముకు గండి పడగా వెంటనే మరమ్మతు చేయడానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. గండి పండిన ప్రాంతాన్ని సోమవారం రైతులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగసముద్రం ఆయకట్టు పరిధిలోని నారాయణపూర్, రాచర్ల బొప్పాపూర్, సర్వాయిపల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లోని 1800 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇటీవల పంట పొలాల కోసం నీటిని విడుదల చేయగా అంతలోనే తూము కట్ట వద్ద గండిపడడంతో నీరు వృథాగా పోతోంది. దీనిపై రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలో ఆగయ్య పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గండిని పూడ్చేందుకు నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి వ్యయం అంచనాలను రూపొందిస్తున్నామన్నారు.



గండిని పరిశీలిస్తున్న ఆగయ్య, బాల్‌రెడ్డి

మరమ్మతు పనుల కోసం ఎన్ని నిధులు అవసరపడతాయనే దానిపై ప్రతిపాదనలు మంత్రి కేటీఆర్‌కు సమర్పించి, ఆయన సహకారంతో నిధులు విడుదల చేయించి మరమ్మతులు చేస్తామన్నారు. రైతులు ఆందోళనకు గురికావదన్నారు. ఆయన వెంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్



ఆదమరిస్తే అంతే సంగతులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట నుంచి నారాయణపూర్‌కు వెళ్లే రహదారిలో రోడ్డు పక్కనే ఏర్పడ్డ గుంతలు ప్రమాదకరంగా మారాయి. రాత్రివేళ రోడ్డు పక్కనే ఉన్న గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గుంతలు పూడ్చాలని వాహనదారులు చేస్తున్న విజ్ఞప్తులు బుట్టదాఖలవుతున్నాయి. అధికారులు స్పందించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: కిరణ్, ఏఈ, ఆర్అండ్‌బీ
ఫోన్ నెంబర్: 94408 18864

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు



కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో నాయకులు



చందుర్తిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోనరావుపేట/తంగళ్లపల్లి/చందుర్తి/వేములవాడ రూరల్/ఎల్లారెడ్డిపేట: సర్పంచులకు మద్దతుగా హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్నారనే సమాచారం మేరకు జిల్లాలోని పలు మండలాల్లో కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు సోమవారం ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. కోనరావుపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, యూత్ నాయకులు బొర్ర రవీందర్, రాస రవీందర్‌రెడ్డి, అలువాల నిత్యానందం, మంగిలిపల్లి శంకర్, సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం మధుకర్(చోటు), చందుర్తి మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దెబ్బటి వెంకన్న, దారం చంద్రం, వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్ అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

ముందస్తు అరెస్టులను ఖండిస్తూ చందుర్తిలో జెడ్పీటీసీ నాగం కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బానాల రవీందర్‌రెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, డీసీసీ కార్యదర్శి భీంరాజు కనుకరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతుపూరి బాలు, బద్దం దామోదర్‌రెడ్డి, మనోహర్, అజయ్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అరెస్టులు ఆపాలి

సిరిసిల్ల నియోజకవర్గంలో అక్రమ అరెస్టులు ఆపాలని కాంగ్రెస్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం అణిచివేతకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు రాజు నాయక్ పాల్గొన్నారు.

పవర్ కట్

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: మండల కేంద్రంతో పాటు విలాసాగర్, వెంకట్రావుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ రాకేశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

సంఘాలు - ఎన్నికలు

ట్రస్మా మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రెడ్డి

ఇల్లంతకుంట: మండల ప్రైవేటు పాఠశాలల సంఘం(ట్రస్మా) అధ్యక్షుడిగా తూముకుంట శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సుదగోని రమేష్, ప్రధానకార్యదర్శి ముత్యాల మధుకర్ రెడ్డి, కార్యదర్శి కొడిముంజ సురేందర్, కోశాధికారిగా శ్రీరాముల శ్రీధర్, సభ్యులుగా మందాటి శ్రీనివాస్‌రెడ్డి, పండరీనాథ్ ఎన్నికయ్యారు.

గౌడ యువసేన గ్రామ అధ్యక్షుడిగా సాయికుమార్

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లి గౌడ సంఘం యువసేన పాలకవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈడుగుర్ాళ్ల సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా గంట చరణగౌడ్, క్యాషియర్ నవీన్, రైటర్ వెంకటేశ్ కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

టీఎల్ఎం మేళాను విజయవంతం చేయాలి

వీర్నపల్లి: మండల కేంద్రంలో నిర్వహించే టీఎల్ఎం మేళాను విజయవంతం చేయాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రవి అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు రైతు వేదిక భవనంలో నిర్ణీత సమయంలో టీఎల్ఎంతో హాజరుకావాలని సూచించారు. రెండు రోజుల పాటు నిర్వహించే మేళాలో ఉపాధ్యాయులు తయారీ చేసిన ఉపకరణాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం



విద్యార్థులతో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చందునాయక్

ముస్తాబాద్: విద్యార్థులకు బ్యాంక్ ఖాతా నిర్వహణపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీజీబీ గూడెం శాఖ మేనేజర్ బానోతు చందు నాయక్ సోమవారం అవగాహన కల్పించారు. విద్యార్థులందరికి జీరో అకౌంట్ ఇస్తామని తెలిపారు. బ్యాంక్ ఖాతా వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. బంగారం, గృహాలపై ఇచ్చే రుణాలు తెలియజేశారు. అలాగే ఉన్నత చదువులకు అందించే రుణాలను తెలియ జేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంక్ కళాబృందం బ్యాంక్‌లో విద్యార్థులకు అందించే సేవలను ఆట, పాటలతో వివరించారు.విద్యార్థులకు పెన్నులు, పరీక్షా ప్యాడ్లు అందించారు. జెడ్పీటీసీ గుండం నర్సయ్య, హెచ్ఎం రాజునాయక్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మీ ఏరియాలోని గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 1025లో 6 గుంటల స్థలం వేములవాడ నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల నూతన భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేములవాడ తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో సుమారుగా 5 వేలకు పైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కడారి రాములు, నర్సయ్య, దుర్గయ్య, పోచయ్య పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయి

వేములవాడరూరల్: బీఆర్ఎస్, బీజేపీ రెండు దొంగ పార్టీలేనని కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని హన్మాజీపేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెస్ ఎన్నికల్లో రెండు పార్టీలు, మద్యం, డబ్బులు విచ్చలవిడిగా పంచుతూ విద్వేషాలను సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. రెండు పార్టీలు కలిసి రాజ్యాంగాన్ని ఖూనీ చేశారన్నారు. ఈ ఎన్నికల్లో అధికార యంత్రాంగం కూడా కండువా లేని బీఆర్ఎస్ కార్యకర్తల్లాగా వ్యవహరించారన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అక్రమ కార్యకలాపాలు, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని పునర్ వైభవం తీసుకువస్తామని అన్నారు. సీనియర్ నాయకులు బొడ్డు రాములు, గోవర్ధన్‌రెడ్డి, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, చిలుక ప్రభాకర్, మోహన్ రెడ్డి, బండారి శేఖర్, దుమాల నర్సయ్య, సురేశ్, రాములు, దశరథం, రమేశ్, బాలయ్య ఉన్నారు.

బోరు మోటారు వితరణ

ఎల్లారెడ్డిపేట: మండలం రాచర్ల గుండారం చర్చిలో క్రిస్టియన్‌ల కొరకు బోరు, మోటార్ అందించిన సర్పంచ్ భూక్య శంకర్ నాయక్ సోమవారం బోరు, మోటార్‌ను ప్రారంభించారు. వార్డు మెంబర్ గంజి వేణు, బీఆర్ఎస్ నాయకులు ఎం.బాపురావు నాయక్, కిషన్, నాయక్, క్రిస్టియన్‌లు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

వీర్నపల్లి: సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రైతు విభాగం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బద్దం ఎల్లారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు.అశోక్, రాజేశం, ప్రభాకర్, నర్సయ్య పాల్గొన్నారు.